క్లుప్తంగా

చికిత్స పొందుతూ మహిళ మృతి

అద్దంకి: రోడ్డు ప్రమాదానికి గురైన మహిళ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు సంతమాగులూరు ఎస్సై శివకుమార్ శుక్రవారం తెలిపారు. ఎస్సై వివరాల మేరకు నన గుర్రాల భాగ్యమ్మ (72)ను ఈ నెల 13న సంతమాగులూరు కార్తికేయ కళాశాల రోడ్డులో ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ క్రమంలో ఆమెను బంధువులు 108 వాహనంలో నరసరావుపేటలోని వైద్యశాలలో చేర్పించారు. తీవ్ర గాయాలపాలైన ఆమె చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఐదుగురు ఉపాధ్యాయుల కేటాయింపు

బల్లికురవ: 1998లో డీఎస్సీ ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎదురు చూస్తున్న ఐదుగురికి ప్రభుత్వం మండలానికి కేటాయించిందని ఎంఈవో వీరరాఘవయ్య శుక్రవారం తెలిపారు. బల్లికురవ హెచ్‌ఈ, హెచ్‌సీ గుంటుపల్లి, సుజాత నగర్ కాలని, సోమవరప్పాడు, పాఠశాలలకు కేటాయించిన ఉపాధ్యాయులు విధుల్లో చేరేందుకు ఎంఆర్‌సీ కార్యాలయంలో రిపోర్టు చేసినట్లు ఎంఈవో తెలిపారు.

కూరగాయల మార్కెట్‌లో అన్నదానం


పూజలు నిర్వహిస్తున్న మార్కెట్ నాయకులు

మార్టూరు: మార్టూరు కూరగాయల మార్కెట్‌లో శుక్రవారం నిర్వాహకులు సీతారాముల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రైతులకు, స్థానికులకు భారీగా అన్నదానం నిర్వహించారు. శ్రీరామనవమి ఆనవాయితీగా నిర్వహిస్తున్న పదహారు రోజుల పండుగ సందర్భంగా మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మార్కెట్‌లో రైతులు, వ్యాపారులు, స్థానికులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కన్నెగంటి శ్రీనివాసరావు, గొట్టిపాటి వెంకటరావు, ఎస్‌ఎంటీ బుడే, కేవీఆర్, దారా రామారావు, షేక్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో విశేష పూజలు


పూజలు చేస్తున్న భక్తులు

యద్దనపూడి: మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో వేంచేసిఉన్న చెన్నకేశవస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రామ్ ఇన్‌చార్జ్ రావినూతల రామకృష్ణ భక్త ప్రవచనం చేశారు. ఈ సందర్భంగా అర్చకులు నారాయణం శ్రీనివాసాచార్యులు స్వామివారికి కుంకుమార్చనలు, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం టీటీడీ వారి పుస్తకాలు, అక్షింతలు, కుంకుమను, తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.

విజేతలకు బహుమతుల పంపిణీ


విజేతలకు బహుమతులందజేస్తున్న దాతలు

కారంచేడు: గంగాభవానీ అమ్మవారు తిరునాళ్లను పురస్కరించుకొని కారంచేడు గ్రామంలో శుక్రవారం ఎద్దులు పోటీలు నిర్వహించారు. పోటీలు అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి విజేతలకు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రూ 25,116, రెండో బహుమతిని పోతిని ఉదయ్ భాస్కరరావు రూ.20,116, మూడో బహుమతిని నల్లకొర్ల వెంకట షణ్ముఖ్ జ్ఞాపకార్థం అతని తండ్రి నల్లకొర్ల శ్రీరాములు రూ.15,116, నాలుగో బహుమతి కారంచేడు సర్పంచ్ బాలిగ శివపార్వతి రూ. 10,116లు, ఐదో బహుమతిని కారంచేడు ఉప సర్పంచ్ యార్లగడ్డ రత్తయ్య చౌదరి రూ.7616 నగదు బహుమతిని అందజేశారు.

ఇన్వర్టర్, ఫ్రిజ్ అందజేత

అద్దంకి రూరల్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని అద్దంకి ఎస్‌బీఐ బ్యాంక్ చీఫ్ మేనేజర్ జే.దివాకర్ శుక్రవారం స్థానిక ఎస్సీ వసతి గృహాలకు ఇన్వర్టర్, ఫ్రిజ్‌లను అందజేశారు. బ్యాంక్ సిబ్బందితో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ అద్దంకి పట్టణంలోని మూడు వసతి గృహాలకు సుమారు రూ.2 లక్షలతో ఇన్వర్టర్, ఫ్రిజ్‌లతో పాటు, విద్యార్థులకు మెటీరియల్, పరీక్ష సామగ్రి అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్. శ్రీనివాసరావు, వార్డెన్ స్వామి, చీఫ్ మేనేజర్ దివాకర్ కుటుంబ సభ్యులు డాక్టర్ ఏ దీపా, పీ. మంగయ్య, రమేష్, దివ్య, బాబు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషిచేయాలి


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంకటేష్, మాజీ మంత్రి పాలేటి


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సునీత, నాయకులు


అద్దంకి బంగ్లారోడ్‌లో అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న కృష్ణచైతన్య, గరటయ్య


చీరాలలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తహసీల్దార్, సిబ్బంది

- రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు
- జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ సునీత, శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య, కరణం వెంకటేష్

అద్దంకి/అద్దంకి రూరల్/మేదరమెట్ల/బల్లికురవ/జే.పంగులూరు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఊరువాడా ఘనంగా జరుపుకున్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య పేర్కొన్నారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా స్థానిక బంగ్లా రోడ్‌లోని అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో జగనన్న ప్రభుత్వంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచుగరటయ్య మాట్లాడుతూ అంబేడ్కర్ ప్రపంచ మేధావి అన్నారు. కార్యక్రమంలో అద్దంకి మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్ చైర్మన్ పద్మేష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మల్లెల వెంకటరావు, ఎస్సీసెల్ అధ్యక్షుడు పూనూరి నరేంద్ర, శింగరకొండ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ ఎన్ కొండలు, కాకాని రాధకృష్ణమూర్తి, సందిరెడ్డి రమేష్, స్వర్ణ వంశీకృష్ణ, వై రమేష్‌బాబు, అంకం కిరణ్‌కుమార్, కందుల గంగాధర్ నాయకులు, పాల్గొన్నారు.

☛ బల్లికురవలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా కృష్ణచైతన్య భారీ కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్, బాపట్ల జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు, చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు లక్ష్మీ, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో సీహెచ్ కృష్ణ, సంతమాగులూరు సీఐ లక్ష్మణ్, కేజీబీవీ ప్రిన్సిపల్ కె. సరళకుమారి, పీఆర్ ఏఈ జీ. హనుమంతరావు, కె రాజుపాలెం సొసైటి అధ్యక్షుడు, ఒంగోలు సుబ్బారావు, స్థానిక నేతలు, చింతల శ్రీనివాసరావు, షేక్ శ్రీనువలి, పావులూరి చందు, ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ బీ. హరిహరరెడ్డి పాల్గొన్నారు.

☛ అద్దంకి పట్టణంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ. మైనార్టీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు జ్యోతి రమేష్‌బాబు ఆధ్వర్యంలో కేఆర్‌కే డిగ్రీ కళాశాల విద్యార్థులు, గోపాలపురం అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

☛ పంగులూరు సచివాలయంలో సర్పంచ్ గుడిపూడి నాగేంద్రం రామారావు ఆధ్వర్యంలో, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తేళ్ల నాగమ్మ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాయిణి ప్రమీళ, ఎంపీడీవో రమణమూర్తి, మండల అభివృద్ధి అధ్యక్షుడు రాయిణి వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

☛ మేదరమెట్ల పోలీసు స్టేషన్ ఆవరణలో రైటర్ జ్యోతి వెంకటేశ్వర్లు, పోలీసులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రం కొరిశపాడు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, ఎంపీడీవో సురేష్‌బాబు, సర్పంచ్ విజయకుమార్, అధికారులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే మేదరమెట్లలో అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీడీవో, సర్పంచ్ బొనిగల ఎలిశమ్మ, ఈవో లక్ష్మీకాంత్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం..

కారంచేడు/చినగంజాం/యద్దనపూడి/మార్టూరు: అంబేడ్కర్ జయంతిని నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, పలు ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ ఎస్ వెంకటరత్నం పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాతగా, దళిత జాతి అభివృద్ధికి చేసిన కృషి గురించి ఆయన మాట్లాడారు.

☛ ఇంకొల్లులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బండారు ప్రభాకరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ యేజర్ల ప్రసన్న, ఎంపీటీసీలు రావి పేరయ్య, కట్టా నెల్సన్, బండ్ల వెంకట సుబ్బారావు, ఆప్షన్ సభ్యులు సుభాని, ఉస్మాన్, ధనుంజయరాజు, బలరాం, ప్రభుదాసు, పల్లెపోగు ప్రసాద్, సునీల్, గుంజిబాబు పాల్గొన్నారు. ఇంకొల్లు స్టేషన్‌లో ఎస్సై ఎస్‌కే షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో, బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ సీహెచ్ నగేష్‌బాబు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

☛ చినగంజాంలోని అంబేడ్కర్ సెంటర్ నందు ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పాదర్తి ప్రకాష్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నూనె వెంకటేశ్వర్లు, పల్లపోలు లక్ష్మీనారాయణ, అమరా శ్రీనివాసరావు, గెల్లి వెంకట లక్ష్మీనారాయణ, సుభాని, బాలు, పోలు తదితరులు పాల్గొన్నారు. మున్నంవారిపాలెంలో గ్రామ ఉపసర్పంచ్ బేతాళ మునిరత్నం ఆధ్వర్యంలో, పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయభాస్కర్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించి, వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. బహుజన ఐక్యవేదిక సభ్యులు అల్లాడి శ్యాంబాబు, మేడికొండ బాబురావు ఆధ్వర్యంలో, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అహ్మద్ షా అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ఊరూరా అంబేడ్కర్ జయంతి..

చీరాల/చీరాల రూరల్/చీరాల టౌన్/వేటపాలెం: నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132 జయంతి వేడుకలను శుక్రవారం చీరాలలో ఘనంగా నిర్వహించారు. ముక్కోణం పార్కు సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు పోతుల సునీత అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రపంచానికే అంబేడ్కర్ రూపొందించిన రాజ్యాంగం ఆదర్శమన్నారు. కార్యక్రమంలో పోతుల సురేష్, మల్లెల బుల్లిబాబు పాల్గొన్నారు. ముక్కోణం పార్కు సెంటర్‌లోని బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో అసమానతలు రూపుమాపి రాజ్యాంగం రచించి అన్ని వర్గాల సంక్షేమానికి ఆరాధ్యుడిగా నిలిచారన్నారు. కార్యక్రమంలో మాజీమంత్రి పాలేటి రామారావు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు బొనిగల జైసన్ బాబు, శిఖాకొల్లి రామసుబ్బులు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరగాని లక్ష్మి, ఈసర్ల సుజాత, గోలి జగదీష్, మించాల సాంబశివరావు, కీర్తి వెంకట్రావు, గొట్టిపాటి ఎబినైజర్, పాతూరి సుబ్బయ్య, బత్తుల అనిల్, కంపా అరుణ్, మల్లెల లలిత, కె.యానాది రావు, చీమకుర్తి బాలకృష్ణ, గుంటూరు ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

☛ బీజేపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎంవీ.రమణరావు, బి.హేమంత్‌కుమార్, మణి, ఎ.కుమార్, భరణీరావు తదితరులు ఉన్నారు. అలానే వివిధ దళిత గిరిజన, బహుజన, కార్మిక సంఘాల నాయకులు, తదితరులు దళిత యూత్ పట్టణంలో గులాములు చల్లుకుంటూ అంబరాన్నంటేలా అంబేడ్కర్ జయంతిని వైభవంగా నిర్వహించారు.

☛ వేటపాలెం గడియార స్తంభం సెంటర్‌లో ఆయన విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మార్పు గ్రెగోరీ, జిల్లా మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతా శేషుబాబు, విశ్రాంత ఎస్పీ ఎల్ డేవిడ్, హారోన్, చేగుడి సురేష్, తిమోతి, కట్టా జార్జి శ్యామ్యేలు, రాజ సెల్వాన్, ఎస్‌బీఐ మేనేజర్ కిరణ్‌కుమార్, బండ్ల వెంకటేశ్వర్లు, బొల్లాపల్లి బెంజిమెన్ పాల్గొన్నారు. అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని మంకెనవారిపాలెంలో రక్తదాన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు పాలెపు ఆల్‌ఫ్రేడ్, మంకెన డేవిడ్‌సన్ని, ప్రకాష్ పాల్గొన్నారు.

☛ చీరాలలో ఎంపీడీవో నేతాజీ, తహసీల్దార్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీ సురేష్, ఆర్‌ఐలు శేఖర్, శంకర్, సర్వేయర్ లోకేష్, వీఆర్వోలు, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

తహసీల్దార్ పీ పార్వతి కార్యాలయంలో, కొత్తపాలెం పంచాయతీ కార్యాలయంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ ఆసోది బ్రహ్మానందరెడ్డి అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

☛ మార్టూరులో నేతాజీ, రాంనగర్ కాలనీల వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి మండల నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాగరాజు పల్లి గ్రామంలో సర్పంచ్ నరేంద్ర బాబు, పంచాయతీ కార్యదర్శి మురళీకృష్ణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించి గ్రామంలో రెండు ప్రదేశాల్లో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రారంభించారు.

☛ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాపట్ల పార్లమెంటరీ జిల్లా కార్యదర్శి తమ్మా అమ్మిరెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని యద్దనపూడి మండలంలోని జాగర్లమూడి పంచాయతీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎమేలమ్మ, పంచాయతీ కార్యదర్శి శరత్‌కుమార్, కో ఆప్షన్ మెంబర్ బాజీవలి పాల్గొన్నారు. యద్దనపూడి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి ఎస్సీసెల్ అధ్యక్షుడు పాలెపోగు రాంబాబు, ఎంపీపీ పులగం రజనీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సచివాలయ కన్వీనర్ గొర్రై సురేష్, మున్నంగి వీరయ్య, తదితరులు పాల్గొన్నారు. యద్దనపూడి ఎస్సీ కాలనీలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వేణుబాబు, సర్పంచ్ రేణుకా బాలకోటేశ్వరావు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.


వేటపాలెం గడియార స్తంభం సెంటర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు


బల్లికురవలో అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కృష్ణచైతన్య


అద్దంకిలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ సభ్యులు


కొరిశపాడులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు


పంగులూరులో నివాళులర్పిస్తున్న ఎంపీపీ నాగమ్మ, జెడ్పీటీసీ ప్రమీళ


ఇంకొల్లులో అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న ఎస్సై, సిబ్బంది


చినగంజాంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దళిత నాయకులు


ఇంకొల్లులో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


జాగర్లమూడిలో..


మార్టూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు

మళ్లీ సీఎం జగనే కావాలంటున్న జనం

మేదరమెట్ల: రాబోయే ఎన్నికల్లో మరలా సీఎం జగన్‌నే ఎన్నుకుంటామని అని జనం జేజేలు పలుకుతున్నారని ఏపీ శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణచైతన్య పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని కొరిశపాడు మండలంలోని రావితనూతలలో శుక్రవారం జోరుగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఏనిమిదో రోజైన బొల్లవరప్పాడు, రాచపూడి, పీ.గుడిపాడు, మేదరమెట్ల, కుర్రవానిపాలెం తదితర గ్రామాల్లో గృహసారథులు, కన్వీనర్లు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న పలు అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు.

చలివేంద్రం ప్రారంభం..

అద్దంకి రూరల్: అద్దంకి లోని 5వవార్డు రాజీవ్‌నగర్ కాలనీలో చలివేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కృష్ణచైతన్య ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీహెచ్ గరటయ్య, మున్సిపల్ చైర్మన్ ఎల్ ఎస్తేరమ్మ, వైస్‌చైర్మన్ పద్మేష్, కౌన్సిలర్‌లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు సంక్షేమ కరపత్రాన్ని ఇస్తున్న కృష్ణచైతన్య

ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చీరాల: రాష్ట్రంలో ఉన్న అన్నీ వర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అకుంఠిత దీక్షతో పనిచేస్తున్నారని, రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. శుక్రవారం రాత్రి చీరాల మండలంలోని తోటవారిపాలెం-1 సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అన్నీ వర్గాల అభివృద్ధికి సీఎం వైఎస్ జగనన్న చేస్తున్న సేవలు, పథకాలు అజరామరం అని అన్నారు. అనంతరం వార్డులోని ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఏపీఎం సుబ్బారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎన్.రాజ్‌కుమార్, ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు బీ.కేశవులు, బి.జ్వాలా, ఎన్. కోటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ప్రసాద్, మురళీ, వెంకటేశ్వరమ్మ, నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల కరపత్రాలు అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

వాత్సల్య పథకానికి దరఖాస్తు చేసుకోండి

బల్లికురవ: ప్రభుత్వం తల్లి లేదా తండ్రిని కోల్పోయిన 18 ఏళ్లలోపు అనాథలకు వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ. 4 వేలు ఆర్థిక సాయం అందిస్తుందని, అర్హులు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సంతమాగులూరు ఐసీడీఎస్ సీడీపీవో సుధ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. దరఖాస్తు గడువును ఈనెల 26 తేదీ వరకు పొడిగించిందని సీడీపీవో వివరించారు.

సంక్షేమ పథకాలతో సంతోషంగా ..

- జోరుగా 'మా నమ్మకం నువ్వే జగన్'


చినగంజాంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, గృహసారథులు


గంగపాలెంలో పథకాల బ్రోచర్ అందిస్తున్న ఎంపీపీ శ్రీలక్ష్మీ


యద్దనపూడిలో .. వైఎస్సార్ సీపీ నాయకులు

బల్లికురవ: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉన్నారని బల్లికురవ ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మీ అన్నారు. జగనన్నతోనే మా భవిష్యత్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కొణిదెన సచివాలయం పరిధిలోని గంగపాలెం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. ఆయా కుటుంబాల యజమానుల అనుమతితో జగనన్నే మా భవిష్యత్ స్టిక్కర్లు అందించారు. కార్యక్రమంలో గృహసారథులు, సచివాలయ కన్వీనర్, వలంటీర్లు పాల్గొన్నారు.

చినగంజాం: మండల కేంద్రమైన చినగంజాం అంబేడ్కర్ నగర్ దళిత వాడలో మండల ఎస్సీ సెల్ కన్వీనర్ పాదర్తి ప్రకాష్, నల్లమోపు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గృహ సారథులు ప్రభుత్వ పథకాలను ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వలంటీర్‌లు భారతీ, అంకయ్య, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యద్దనపూడి: మండల కేంద్రం యద్దనపూడిలో వైఎస్సార్ సీపీ నాయకుడు రావూరి వేణుబాబు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు వివరించటంతో పాటు బ్రోచర్లు పంపిణీ చేసి స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ ధూళిపాళ్ల వేణు, సర్పంచ్ వల్లేరు రేణుకా బాల కోటేశ్వరావు, సచివాలయ కన్వీనర్ మీనుగ అంకినీడు, ఎన్ వీరేంద్ర, నల్లపునేని వేణు, బొడ్డపాటి కృష్ణ, జాగర్లమూడి శ్రీనివాసరావు, బొంతు ప్రకాష్, నల్లమద్ది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. పూసూరులో గ్రామ సచివాలయ కన్వీనర్ల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టి సీఎం జగన్ సారథ్యంలో సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ధిని వివరిస్తూ చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పఠాన్ అయూబ్‌ఖాన్, బత్తుల విమల ఆంజనేయప్రసాద్, మేకా సుగుణరావు, బేతపూడి వంశీ, పోపూరి రత్నకుమారి, వలంటీర్లు పాల్గొన్నారు.